# మూడవ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

**-రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ మున్సిపాలిటీ, మే11 ప్రభాతవార్త:**
ఈ నెల 13వ తేదీన పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో శనివారం జిల్లా కలెక్టర్‌లోని ఎన్ఐసీ మాల్ లో మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని పోలింగ్ కేంద్రాలకు మూడవ, తుది ర్యాండమైజేషన్ ప్రక్రియ ద్వారా ఎన్నికల పోలింగ్ సిబ్బంది, మైక్రో అబ్జర్వర్‌లను కేటాయించినట్లు రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల జనరల్ అబ్జర్వర్ సమీర్ మాధవ్ కుర్కోటి సమక్షంలో మెదక్ పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ ఎన్నికల సిబ్బంది కేటాయింపునకు సంబంధించిన మూడవ రాజ్యండమేజేషన్ ప్రక్రియను పూర్తి చేశారు. మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని పోలింగ్ కేంద్రాలలో విధులు నిర్వర్తించే ఎన్నికల సిబ్బంది జాబితాను పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఆయా జిల్లాల కలెక్టర్లకు అందజేశారు. ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియలో మైక్రో అబ్జర్వర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

**-జిల్లా ఎన్నికల అధికారి వల్లూరి క్రాంతి**

**సంగారెడ్డి టౌన్, మే 11, ప్రభాతవార్త:**
ఈ నెల 13న జరిగే లోక సభ ఎన్నికలను పురస్కరించుకుని విధుల నిర్వాహణకు నియామకమైన ఉద్యోగులందరూ తమకు అప్పగించిన విధులకు సక్రమంగా నిర్వహించాలని ఎన్నికల జిల్లా అధికారి వల్లూరి క్రాంతి సూచించారు. ప్రిసైడింగ్ అధికారులు అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారలు, ఇతర పోలింగ్ అధికారులు తమకు కేటాయించిన డిస్ట్రిబూషన్ కేంద్రాలకు ఉదయం 9గంటలక వరకు రిపోర్టు చేయాలన, రిజర్వ్ పోలింగ్ సిబ్బంది సైతం డిస్ట్రిబూషన్ కేంద్రంలో అందుబాటులో ఉండాలని సూచించారు. విధి నిర్వాహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని వల్లూరు క్రాంతి హెచ్చరించారు.

## పట్టణ కేంద్రంలో పోలీసుల కవాతు

**చిన్నశంకరంపేట, మే11, ప్రభాతవార్త:**
ప్రతి ఒక్కరు తమ ఓటును నిర్భయంగా వినియోగించుకోవాలని రామాయంపేట ఇంచార్జి సిఐ రమేష్ సూచించారు. శనివారం నాడు చిన్నశంకరంపేట పట్టణ కేంద్రంలో పోలీసులు కవాతు నిర్వహించారు. విలువైన ఓట్లతో సమాజంలో మార్పు తేవచ్చని ఆయన అన్నారు. ఎస్ఐ నారాయణగౌడ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



చిన్నశంకరంపేటలో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు




# ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోవాలి

**-13న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్**

**-జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మను చౌదరి**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా జిల్లాలోని ఓటర్లలందరూ విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి సూచించారు. ఈనెల 13న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు లోక్‌సభ ఎన్నికల పోలింగ్‌ను ప్రశాంతంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రజలు ఓటు హక్కును వినియోగించుకునేందుకు 13న ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, కార్యాలయాలు, పరిశ్రమలకు వేతనంతో కూడిన సెలవును ప్రభుత్వం మంజూరు చేసిందని ఓటు హక్కు ఉన్న ప్రతి ఓటరు తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలన్నారు.



పటాన్‌చెరు రోడ్ షోలో మాట్లాడుతున్న సీఎం రేవంత్‌రెడ్డి

# ఇందిరమ్మ హయాంలోనే మెదక్ అభివృద్ధి

**-నీలం మధును 50వేల మెజార్టీతో గెలిపించండి**

**-పన్నెండు ఏళ్లు ప్రధానమంత్రిగా బాధ్యతలు నిర్వహించినా నరేంద్రమోడీ తెలంగాణకు ఇచ్చింది ఏమి లేదు**

**-రైతులను పోలీసు బూట్లతో తొక్కించి బలవంతంగా భూములను లాక్కున్న దుర్మార్గుడు వెంకట్ రాంరెడ్డి : సిఎం రేవంత్‌రెడ్డి**

**పటాన్‌చెరు, మే11, ప్రభాతవార్త:**
పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్‌కు మద్దతుగా పటాన్‌చెరు పట్టణంలో నిర్వహించిన రోడ్ షోలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు దామోదర రాజనర్సింహ, కొండా సురేఖలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేండ్లు ప్రధాన మంత్రిగా బాధ్యతలు నిర్వహించిన నరేంద్రమోడీ తెలంగాణకు ఎం ఉద్దరించారని ప్రశ్నించారు. విభజన హామీలలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణకు ఐటిఐఆర్ ప్రాజెక్టును ప్రకటిస్తే బిజెపి ప్రభుత్వం ఆ ప్రతిపాదనను పక్కన పెట్టిందని విమర్శించారు. ఆ ప్రాజెక్టు తెలంగాణకు ఇచ్చి ఉంటే ఔటర్ రింగ్‌రోడ్డు చుట్టు ప్రక్కల హైదరబాద్ మహానగరం మరింత అభివృద్ధి చెంది లక్షలాది మందికి ఉపాధి దొరికేదన్నారు. పటాన్‌చెరు వరకు మెట్రో, మూసీ ప్రక్షాళనకు నిధులు, వరంగల్‌కు రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ బిజెపి ప్రభుత్వం పదేండ్లలో ఎందుకు ఇవ్వలేదో ప్రజలంతా ఆలోచించాలన్నారు. ఇంకా బీఆర్ఎస్ పార్టీ వెంకట్ రాంరెడ్డి పెద ప్రజల భూముల్ని దోచి వేల కోట్లను దోచి తెల్లాపూర్‌లో వందల ఎకరాల సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేసుకున్నారని విమర్శలు గుప్పించారు. సిద్దిపేట కలెక్టర్‌గా పనిచేసే సమయంలో రైతులకు అన్యాయం చేసి 14 గ్రామాల రైతుల్ని పోలీసుల బూట్లతో తొక్కించి బలవంతంగా భూముల్ని లాక్కున్న దుర్మార్గుడు వెంకట్‌రాంరెడ్డి అన్నారు. రైతులకు కంటతడితో ఎమ్మెల్సీ పదవీ దక్కించుకున్న దుర్మార్గుడు వెంకట్‌రాంరెడ్డి మళ్లీ వందల కోట్లు కేసీఆర్‌కు, హరీష్‌రావుకు ఇచ్చి ఎంపీ టికెట్ తెచ్చుకున్నాడన్నారు. ఎమ్మెల్సీ పదవి ఉండగా వెంకట్‌రాంరెడ్డికి ఎంపీ పదవీ ఎందుకు అని ప్రశ్నించారు. వందల కోట్లు ఖర్చు పెట్టి ఎంపీ ఎన్నికల్లో ప్రజల్ని మభ్యపెట్టాలని చూస్తున్నాడని అయితే ప్రజలను ముంచిన సోమ్మును తీసుకొని కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధుకు ఓటేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పాలనలోని వైఎస్సాన్ ముఖ్యమంత్రిగా జిల్లా మంత్రిగా దామోదర్ ఉన్న సమయంలోనే ఈ ప్రాంత ఔటర్ రింగ్‌రోడ్ నిర్మించిన విషయాన్ని గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలనలో జరిగిన అభివృద్ధి పనులతోనే హైరబాద్‌కు ఐటి కంపేనిలు ఫార్మా పరిశ్రమలు వచ్చాయని వెల్లడించారు. మళ్లీ ఇందిరమ్మ పాలనలో లాగా మెదక్ పార్లమెంట్ అభివృద్ధి చెందాలంటే పేదల కష్టాలు తెలిసిన పేదింటి బిడ్డ నీలం మధుకు ఎంపీ అభ్యర్థిగా అవకాశం ఇచ్చామన్నారు. ఢీల్లిలో నీలం మధుకు అవసరం ఈ ప్రాంత ప్రజలకు ఎంతో ఉందన్నారు. ఎస్సీ వర్గికరణ అంశాన్ని స్వయంగా మంత్రి దామోదర రాజనర్సింహ స్వయంగా పర్యవేక్షిస్తున్నారన్నారు. ముదిరాజ్‌లను బిసి డీ నుండి బీసీ ఏలోకి మార్చే కేసు సుప్రిం కోర్టు పరిధిలో ఉందని, ఢీల్లీలో ఈ పనులను చక్కపెట్టడానికి నీలం మధును పార్లమెంట్‌కు పంపాలని రేవంత్‌రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మెదక్ పార్లమెంట్ ఎంపీగా నీలం మధును గెలిపిస్తే ఈ ప్రాంతంలో ఐటి ఫార్మ పరిశ్రమలను పెంచి ఈ ప్రాంత భూములను కోకాపేట లాగా ఎకరాకు వంద కోట్లు వచ్చేలా చేస్తానని హామి ఇచ్చారు ఈ ప్రాంతం మళ్లీ అభివృద్ధి బాటలో పయనించాలంటే బీసీ బిడ్డ నీలం మధును అక్కును చేర్చుకొని ఆశీర్వదించి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ ఇందిర హయంలోని వచ్చిన పరిశ్రమలతోనే ఈ ప్రాంతం అభివృద్ధి సాధించిందన్నారు. మళ్లీ మెదక్ పార్లమెంట్‌కు మంచి రోజులు రావాంటే నీలం మధు ముదిరాజ్‌ను భారీ మెజార్టీతో ఎంపీగా గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ జిల్లా మంత్రిగా ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి సహాకారంతో ఈ ప్రాంత అభివృద్ధికి కష్టపడి ప్రజలకు కావలసిన మౌళిక వసతులను పెంచి మరిన్ని పరిశ్రమలు వచ్చే విధంగా కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఎంపీ అభ్యర్థి నీలం మధు మాట్లాడుతూ ఈ ప్రాంత బిడ్డగా ఇక్కడ ప్రజల కష్టాలు స్వయంగా తెలునని, మీ ఇంటి బిడ్డనైన నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే ఈ ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని హామి ఇచ్చారు. పటాన్‌చెరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాటా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం మున్సిపాలిటీలలో ఆస్తి పన్నును భారీగా పెంచడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ముఖ్యమంత్రి దృష్టికి తిసుకోచ్చారు. ఈ విషయంలో సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఎమ్మెల్యే రోహిత్‌రావు, సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, టీఎస్ఐఐసీ చైర్మన్ నిర్మలతో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న మంత్రులు, ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థి నీలం మధు

# విధినిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి

**-డబ్బు, మధ్యం తరలించే వారిపై ఉక్కు పాదం మోపండి**

**-ఓటర్లు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి**

**-సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధ**

**హుస్నాబాద్, మే11, ప్రభాతవార్త**
విధినిర్వహణలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధ అన్నారు. శనివారం హుస్నాబాద్‌లోని ఆదర్శ(మోడల్) స్కూల్‌లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంను పరిశీలించడంతో పాటు పట్టణంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. అనంతరం మల్లెచెట్టు చౌరస్తాలో ఏర్పాటు చేసిన పోలీస్ షాపింగ్ కాంప్లెక్స్‌ను ప్రారంభించారు. అంతకు ముందు స్ట్రాంగ్ రూం వద్ద ఉన్న భద్రత ఇబ్బందితో మాట్లాడి పలు సూచనలు చేశారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలో వచ్చే 72 గంటలు చాలా కీలకం అని, అక్రమంగా మధ్యం, డబ్బులు సరఫరా చేస్తూ ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే అవకాశాలు ఉన్నాయని ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపాలని ఆదేశించారు. చెక్‌పోస్టుల వద్ద విధులు నిర్వహించే సిబ్బంది ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని విధినిర్వహణలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

**-2482 మందితో పటిష్ట బందోబస్తు...**

లోక్‌సభ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు జిల్లాలో 2482 మంది పోలీస్ సిబ్బందితో పటిష్టబందోబస్తు ఏర్పాటు చేశామని ప్రతీ ఓటరు తమ ఓటు హక్కును నిర్భయంగా ఉపయోగించుకోవాలన్నారు. ఈ ఎన్నికలు అధునిక సాంకేతికతో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్స్ 11, స్టాటికల్ సర్వేలెన్స్ టీమ్స్ 11, మోడల్ కండక్ట్ కోడ్ టీమ్స్ 26 టీమ్‌లు పాల్గొంటున్నాయని సూచించారు. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 1కోటి 66లక్షల 91వేయి 450రూపాయలు సీజ్ చేయడంతో పాటు ఎక్సైజ్ కేసులు 236 నమోదైయ్యాయన్నారు.



పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అధికారులకు సూచనలు చేస్తున్న కమిషనర్ అనురాధ

**-ఓటు వేయాలని బెదిరిస్తే పమాచారం ఇవ్వండి...**

జిల్లా వ్యాప్తంగా ఎక్కడైనా ఓటు తమకే వేయాలని ఇబ్బందులకు గురి చేసినా, మధ్యం, డబ్బులు పంచినా తెలిసిన వారు వెంటనే సంబదిత పోలీస్ స్టేషన్‌కు లేదా 8712667100,100 కు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల జరిగేందుకు అన్ని ప్రణాళికలు పూర్తి చేశామన్నారు. ప్రజా స్వామ్యంలో పోటీ చేసే హక్కు, ప్రచారం చేసుకునే హక్కు అందరికీ ఉందని ప్రచారానికి ఎవరు వచ్చినా గొడవలకు దిగవద్దన్నారు. ఇలాంటి కార్యక్రమాలు చేసపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాలవద్ద సైతం పారా మిలటరీ దళాలతో బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికలకు సంబందించి ఎలాంటి ఫిర్యాదులు ఉన్నా భారత ఎన్నికల సంఘం నూతనంగా ప్రవేశపెట్టిన సివిజిల్ యాప్‌ద్వార, 1950 నంబర్లకు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఎసిపి వాసాల సతీష్, సీఐ శ్రీనివాస్, ఎలక్షన్ సెల్ ఇన్స్‌పెక్టర్ శ్రీధర్‌గౌడ్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్‌పెక్టర్ ఎర్రల కిరణ్, హుస్నాబాద్ ఎస్ఐ తోట మహేష్ పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహణకు పటిష్టమైన బందోబస్తు

**-14న ఉదయం 5 గంటల వరకు 144 సెక్షన్ అమలు**

**-ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి : సీపీ అనురాధ**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
జిల్లాలో లోక్‌సభ పోలింగ్‌ను ప్రశాంతవంతమైన వాతావరణంలో నిర్వహించడానికి పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు సీపీ డా॥అనురాధ తెలిపారు. శనివారం అమె మాట్లాడుతూ ఈనెల 13న నిర్వహించే పోలింగ్ కోసం 2482 తో బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో 1010 పోలింగ్ కేంద్రాలకు గానూ 122 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా, 888 సాధారణ పోలింగ్ కేంద్రాలు గుర్తించడం జరిగిందన్నారు. సరిహద్దు జిల్లాలైన కరీంనగర్, వరంగల్, మెదక్ జిల్లాలకు కొన్ని పోలింగ్ కేంద్రాలు కలిసి ఉన్నాయని తెలిపారు. పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించడానికి 105 మొబైల్ పార్టీలు, 26 క్విక్ రెస్పాన్స్ టీమ్స్, 6 స్ట్రైకింగ్ ఫోర్స్, 4 స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్‌ను నియమించినట్లు తెలిపారు. ప్రజలు, ఓటర్లు ప్రజాప్రతినిధులు ఎన్నికల నియమాలు పాటించాలని ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ప్రజలు ప్రశాంతవంతమైన వాతావరణంలో ఓట్లు వేయడానికి పోలింగ్ బూత్‌లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రాన్ని జియో ట్యాగింగ్ చేయడం జరిగిందన్నారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఈనెల 13న పోలింగ్ జరగనుండడంతో జిల్లా పరిధిలోని గ్రామాలలో, పట్టణాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా 11న సాయంత్రం 5 గంటల నుంచి 14 ఉదయం 5 గంటల వరకు 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన ఏదైనా ఫిర్యాదు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1950కి కాల్ చేయాలన్నారు.

ప్రశాంతమైన ఎన్నికల నిర్వహణకు ప్రజలు, ప్రజాప్రతి నిధులు సహకరించాలన్నారు. ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిందన్నారు.

# కొమురవెళ్లి విద్యుత్ సెక్షన్‌లో అవినీతి కంపు

**-కాసులివ్వనిదే పని చేయడం లేదని ఆరోపణలు**

**-పట్టించుకోని విద్యుత్ అధికారులు**

**చేర్యాల/కొమురవెళ్లి, మే 11, ప్రభాతవార్త**
కొమురవెళ్లి విద్యుత్ కార్యాలయం(సెక్షన్)లో ఐనాపూర్ గ్రామం జెఎల్‌యంగా విధులు నిర్వహిస్తున్న ఓఅధికారి కాసులివ్వనిదే పని చేయడం లేదని పలువురు రైతులు ఆరోపణలు చేస్తున్నారు. రైతుల నుంచి డబ్బులు రాబట్టెందుకు కిందిస్థాయి సిబ్బంది కాంట్రాక్టర్లను ఉపయోగిస్తున్నారు. అడిగినంత ఇవ్వకపోతే ఏవో కారణాలు చెప్పి కార్యాలయం చుట్టూ కాళ్ళరిగేలా తిప్పుతున్నారని రైతులు, వినియోగదారులు తెలుపుతున్నారు. ప్రజల, రైతుల అవసరాలను ఆసరగా చేసుకుని చేతులు తడపందే పని చేయడం లేదని పలువురు అంటున్నారు. ఇటివల కొమురవెళ్లి మండలం ఐనాపూర్ గ్రామానికి చెందిన ఓ నలుగురు రైతులు ఒక ట్రాన్స్‌ఫార్మర్ కావాలని నాలుగు డీడీలు తీసుకున్నారు. నాలుగు డీడీలకు 7స్థంబాలు రాగా అందులో ఒక్కొక్క డీడికి రెండు స్థంబాలు ఇవ్వాల్సి ఉండగా ముగ్గరికి మాత్రమే ఆమొత్తం స్థంబాలను వారి వ్యవసాయ పొలంలో పాతి వెళ్ళడంతో మరోక రైతు తనకు ఒక్క స్థంభం కూడా ఇవ్వలేదని జెఎల్‌యంను సంప్రదించగా నువ్వు డబ్బులు ఇస్తేనే స్థంబాలు వస్తాయి. లేదంటే ట్రాన్స్‌ఫార్మర్, స్థంభాలు రావని తెలపడంతో తనను జెఎల్‌యం ఇబ్బందులకు గురిచేస్తున్నాడని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ విషయంపై అధికారుల దృష్టికి తీసుకెళ్ళగా ఆయనపై అనేక మంది రైతులు ఈ విధంగా ఫిర్యాదులు చేస్తున్నారని తన తీరును మార్చుకోవాలని తెలిపిన వినడం లేదని తెలిపారు. సంబంధిత అధికారులు ఇలాంటి అవినీతి అధికారిని విధుల్లో నుంచి తొలగించాలని పలువురు రైతులు కోరుతున్నారు.



# బిఆర్ఎస్ ఆత్మస్థైర్యం దెబ్బతీస్తున్న బోగస్ సర్వేలు

**-మోడీకి నీతి లేదు.. రేవంత్‌రెడ్డికి రీతి లేదు**

**-13న జరిగే పోలింగ్‌లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి**

**-మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
బిజెపి, కాంగ్రెస్ రెండు పార్టీలు కలిసి బోగస్ సర్వేలతో బిఆర్ఎస్ అత్మస్థైర్యాన్ని దెబ్బతీయడానికి కుట్రలు చేస్తున్నాయని ప్రజలు, పార్టీ శ్రేణులు తిప్పికొట్టాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు పిలుపునిచ్చారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని అయన స్వగృహంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బిజెపి, కాంగ్రెస్ నాయకుల మాటలు ఉద్దర మాటలు తప్ప ప్రజలను ఉద్దరించే మాటలు కావన్నారు. 10 యేండ్ల పాటు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తెలంగాణపై సవతి తల్లి ప్రేమ చూపించిందే తప్ప ఒరగబెట్టిందేమిలేదన్నారు. అరు గ్యారెంటీల పేరిట కాంగ్రెస్ పార్టీ రాసి ఇచ్చిన బాండ్ పేపర్ బౌన్స్ అయిందని అందుకే అ పార్టీకి పార్లమెంటు ఎన్నికల్లో శిక్ష వేయాలని నిర్ణయించుకున్నారని తెలిపారు. సిఎం రేవంత్‌రెడ్డి మాటలుకు రీతి లేదు..ప్రధాని మోడీ మాటలకు నీతి లేదన్నారు. బిఅర్ఎస్ ప్రభుత్వ హయంలో పేదలు, రైతుల కోసం అమలు చేసిన సంక్షేమ పథకాలకు కాంగ్రెస్ సర్కారు మొండి చెయ్యి చూపి మోసం చేస్తుందన్నారు. కెసిఅర్ హయంలో రైతులు పుట్లకొద్ది వడ్లు పండిస్తే కాంగ్రెస్ పాలనలో రైతులు పుట్టెడు దు:ఖంలో ఉన్నారని అవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అరు గ్యారెంటీల పేరిట అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందన్నారు. రిజర్వేషన్లపై సిఎం రేవంత్‌రెడ్డి మాట్లడడం దెయ్యాలు వేదలు వల్లించినట్లుగా ఉందన్నారు. మాజీ సిఎం కెసిఅర్ 50 యేండ్లలో జరగని అభివృద్ధిని 10 యేండ్ల పాలనలో చేసి చూపించారని తెలిపారు. సిఎం రేవంత్‌రెడ్డి పాలన రివర్స్ గేర్‌లో నడుస్తుందన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి 5 నెలల పాలనలో 5 యేండ్ల వెనక్కి తీసుకెళ్లారని తెలిపారు. బిజెపి, కాంగ్రెస్ ఫేక్ వీడియోలు, తప్పుడు కథలు నమ్మొద్దన్నారు. ఈనెల 13న జరిగే పోలింగ్‌లో ప్రతి ఒక్కరూ పాల్గొని ఓటు వేసి పోలింగ్ శాతాన్ని పెంచాలన్నారు. ఓటు విలువ చాల గొప్పదని ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు గుండు భూపేష్, మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, ఏర్రల్లో శ్రీనివాస్, రాజనర్సు, మోహన్‌లాల్ తదితరులు పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు

## పోలింగ్ కేంద్రాల్లో పకడ్బందీ ఏర్పాట్లు

**-జిల్లా ఎన్నికల అధికారి ,జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



నర్సాపూర్‌లోని డిస్ట్రిభ్యూషన్ కేంద్రాలను పరిశీలించి పోలింగ్ అధికారులకు సూచనలు ఇస్తున్నజిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ తదితరులు

**నర్సాపూర్ మే, 11. ప్రభాతవార్త :**
పోలింగ్ అధికారులు ఈవిఎం యంత్రాలను, పోలింగ్ మెటిరియల్‌ను చెక్ లీస్ట్ ప్రకారం సరిచూసుకొని తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్ళాలని జిల్లా ఎన్నికల అధికారి ,జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అధికారులకు సూచించారు. శనివారం నర్సాపూర్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిభ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించి పోలింగ్ సిబ్బందికి ,అధికారులకు తగుసూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి ,జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ మాట్లాడుతూ.. పోలింగ్ కేంద్రాల్లో పకడ్బందిగా ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయన్నారు. ఈ మేరకు పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్ళే ప్రతి బస్సుకు జిపిఎస్ ట్రాకింగ్ ఏర్పాటు చేశామని తిరిగి రిసిప్షన్ కేంద్రాలకు వచ్చిన తరువాత క్లోజ్ కంటైనర్‌ల ద్వార స్ట్రాంగ్ రూమ్ లకు జిపిఎస్ ట్రాకింగ్ ద్వార తరలిస్తామని తెలిపారు. పోలింగ్ సబ్బంది ఎట్టి పరిస్థితుల్లోను తమకు కేటాయించిన కేంద్రాలలోనే బస చేయాలని ,ఓటు గోప్యతకనుగుణంగాపోలింగ్ కేంద్రంలో కంపార్ట్‌మెంట్, సిబ్బంది, ఎజెంట్లు కూర్చునే విదంగా సిట్టింగ్ ఏర్పాటు చేసుకొని అవసరమైన పారాలను సిద్ధం చేసుకొని ఉదయం 5.30 గంటలకు పోలింగ్ ఎజెంట్ల సమక్షంలోమాక్ పోలింగ్ నిర్వహించి క్లియర్ చేయాలని ఆయన సూచించారు. ఈ సారి ప్రతి టేబుల్ దగ్గర ఓట్ల లెక్కింపును సిసి కెమెరాల ద్వార పర్యవేక్షిస్తున్నామని కౌంటింగ్ హాల్‌లో రౌండ్‌ల వారిగా ఫలితాలను రిటర్నింగ్ అధికారి ప్రకటించేలా చూడాలని పోలింగ్ ఎజెంట్లకు తగు వసతులు కల్పించాలన్నారు. ప్రతి నియోజకవరన్గానికి సంబంధించి రౌండ్‌ల వారిగా పలితాలను ఎప్పడికప్పుడు ఇక్కడ ఏర్పాటు చేసిన మీడియా కేంద్రంలో పాత్రికేయులకు అందించేలా చూడాలని జిల్లా ఎన్నికల అధికారి ,జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలోజిల్లా ఎన్నికల అధికారి ,కలెక్టర్ రాహుల్‌రాజ్ వెంట ఎన్నికల అధికారి ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి, తహాశీల్దార్ లు కమలాద్రి, శ్రీనివాస్‌చారి, ఆంజనేయులు, ఎన్నికల సిబ్బంది తదితరులున్నారు.

## పిడుగుపాటుకు 4 గొర్రెలు మృతి



పిడుగుపాటుకు మృతి చెందిన గొర్రెల దృశ్యం

**నాగల్‌గిద్ద, మే 11, ప్రభాతవార్త:**
మండలంలోని కరస్‌గుత్తి గ్రామంలో పిడుగుపాటుకు 4 గొర్రెలు మృతి చెందిన సంఘటన శుక్రవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన తుకారంకు చెందిన 4 గొర్రెలు రాత్రి పిడుగు పడి మృతి చెందడంతో బాధితులు కన్నీరు కార్చారు. తమను ప్రభుత్వం ఆర్థికంగా తుకారంను ఆదుకోవాలని కురుమ సంఘం నాయకులు సంజీవ్ యాదవ్, భీమన్నలు ప్రభుత్వానికి వినతి చేశారు.

## ఆర్టీసీ బస్సులో గుండెపోటుతో వ్యక్తి మృతి

**పెద్దశంకరంపేట, మే11 ప్రభాతవార్త:**
నారాయణఖేడ్ నుండి సికింద్రాబాద్ వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సులో కూర్చున్న సీటులోనే గుండెపోటు రావడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం పెద్దశంకరంపేట మండల పరిధిలోని కోలపల్లి శివారులో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తి ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న నాగధర్ గ్రామానికి చెందిన వడ్ల అంజయ్య సీట్‌లో కూర్చున్న సమయంలో గుండెపోటు రావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలియగానే డ్రైవర్ బస్సును నిలిపివేసి అధికారులకు, కుటుంబ సభ్యులకు సమాచారం అందజేశారు.

## యువకుడి ఆత్మహత్య

**చిన్నశంకరంపేట, మే11, ప్రభాతవార్త:** ఆర్థిక ఇబ్బందులతో యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండల పరిధి చెన్నాయిపల్లి గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ నారాయణగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం... మండల పరిధి చెన్నాయిపల్లి గ్రామానికి చెందిన శ్రీశైలం(23) ప్రవేటు పరిశ్రమలో పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. గత కొంత కాలంగా ఆర్థిక ఇబ్బందులతో సతమతమయ్యేవాడని కుటుంబసభ్యులు తెలిపారు. శుక్రవారం రాత్రి ఇంటి నుండి వెళ్లిన శ్రీశైలం గ్రామ శివారులోని వ్యవసాయ పొలం వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుని తండ్రి మల్లయ్య ఫిర్యాదు మెరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# రాష్ట్రంలో 14 సీట్లలో కాంగ్రెస్ పార్టీ గెలుపు

**టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ**

సైదాబాద్, మే 11 ప్రభాతవార్త: చారిత్రక కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయంలో టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ శనివారంనకాంగ్రెస్ నాయకులతో కలసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మధుయాష్కీ మాట్లాడుతూ రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి కావాలని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 14 సీట్లు గెలవాలని దేవున్ని కోరుకోవడం జరిగిందన్నారు. బిఆర్ఎస్ పాలకుల నియంతృత్వ పాలనకు చరమగీతం పాడిన తెలంగాణా ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టి రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీలలో అయిదింటిని అమలు చేయడం జరిగిందన్నారు. ఆగస్టు 15 లోగా రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇప్పటికే ప్రకటించడం జరిగిందన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో వస్తే దేశ వ్యాప్తంగా పాంచ్ న్యాయ్ గ్యారంటీలను అమలు చేస్తామని రాహుల్‌గాంధీ ప్రకటించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. బిజెపి మరోసారి అధికారంలో వస్తే రిజర్వేషన్లు రద్దు కావడం ఖాయమన్నారు. తాము రిజర్వేషన్లకు వ్యతిరేకం కాదని మోహన్ భగవత్ చెబుతున్నారే తప్ప, రిజర్వేషన్లను రద్దు చేయమని ఎందుకు చెప్పడం లేదని ఆయన ప్రశ్నించారు. బిఆర్ఎస్ పాలనలో దళితులకు మూడెకరాల భూమి రాలేదని, రుణమాఫీ జరుగలేదని, 'రావు'ల కాలంలో ప్రజలకు ఏవీ రాలేదని ఆయన విమర్శించారు.



కర్మన్‌ఘాట్ హనుమాన్ ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న మధుయాష్కీ

అందువల్లే తెలంగాణా ప్రజలు బిఆర్ఎస్‌ను బొంద పెట్టారని అన్నారు. ప్రధాని మోడి చెబుతున్నట్లుగా దేశం వికసిత భారత్ కాలేదని విలపించే భారత్ అయిందన్నారు. బిజెపి అంటే భారతీయ జూటా పార్టీ అని ఆయన విమర్శించారు. బిజెపి కమలం పవ్వు ఎ వా డ ి ఎ ో ం ు ం ద ని, వాడిన పవ్వు పూజకు పనికిరాదని, మహిళలు ధరించరని, చెత్త బుట్టలో వేయాలని ప్రజలను కోరారు. హస్తం పేదల నేస్తమని, పేదల పాలిట అభయహస్తమని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 14 సీట్లలో విజయఢంకా మోగిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, కార్పొరేటర్ సుజాత నాయక్, కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు మిద్దెల జితేందర్, ముద్దగోని రామ్మోహన్‌గౌడ్, కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయం చైర్మన్ నల్ల రఘుమారెడ్డి, మాజీ కార్పొరేటర్ సామ రమణారెడ్డి, లక్ష్మి ప్రసన్న, వజీర్ ప్రకాష్‌గౌడ్, దేరంగుల కృష్ణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదంలో ప్రజాస్వామ్యం.. రాజ్యాంగ పరిరక్షణకై మేధావుల సదస్సు

**దేశంలో స్వేచ్ఛ.. సమానత్వాన్ని కాపాడే బాధ్యత యువకులు యూనివర్సిటీ విద్యార్థులదే : వక్తలు**

తార్నాక, మే 11 ప్రభాతవార్త : దేశంలో స్వేచ్ఛ...సమానత్వాన్ని కాపాడే భాధ్యత యువకులు యూనివర్సిటీ నాయకులపై ఉందని పలువురు వక్తలు పేర్కొన్నారు. తెలంగాణ స్టూడెంట్ ఫెడరేషన్ ఆద్వర్యంలో శనివారం ఓ.యూలో రిసర్చ్‌స్కాలర్ జంపాల రాజేష్ అధ్యక్షతన ప్రమాదంలో ప్రజాస్వామ్యం రాజ్యాంగ పరిరక్షణకై మేధావుల సదస్సు పేరుతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి మరో సారి అధికారంలోకి వచ్చినట్లు అయితే రిజర్వేషన్లను తీసివేయడం జరుగుతుందని ఆరోపించారు. అందుకోసం ప్రత్యామ్నాయమైన పార్టీలకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. రాజ్యాంగం ప్రమాదంలో ఉందని ఎస్సీ,ఎస్టీ, ఓబీసీలు ఏకం కావాలని పేర్కొన్నారు. మతం మైనీర్టీల పేరుతో బిజేపి మనలను ద్వితీయ పౌరులుగా చూస్తుందన్నారు.ప్రభుత్వ రంగ విద్యా సంస్థలను నిర్వీర్యం చేసి ప్రైవేట్ యూనివర్సీటీలకు ప్రోత్సహిస్తారని చెప్పారు. అంబేద్కర్ వారసులుగా రాజ్యాంగాన్ని కాపాడుకోవలసిన భాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈడీ,సీబీఐ లు బిజేపి కార్యకర్తలుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఆకలి చావులు లేని ప్రజాస్వామ్య పాలన కావాలని,చదివిన చదువుకుకి తగిన గౌరవం ఇచ్చే దిక్సూచి కావాలని వారు పేర్కొన్నారు. దళిత, గిరిజన, మైనార్టీల హక్కులు కాపాడే వారికే ప్రజలు ఓటు వేయాలని కోరారు. స్వేచ్ఛా...సమానత్వం, సౌభ్రాతుత్వం కాపాడే నాయకులకు మన ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పూపుల్స్ జేఏసీ కన్వీనర్ ప్రొ.హారగోపాల్, ప్రొ.కాశీం, జస్టిస్ చంద్రకుమార్, ప్రొ.కాశీం, హెచ్ఆర్ఎఫ్ బాలరాజ్, గండమల్ల వినోద్ రావు, కేతిరెడ్డి కర్ణాకర్ దేశాయ్‌తో పాటు తెలంగాణ స్టూడెంట్స్ ఫెడరేషన్ నాయకులు వీరమల్ల యాదవ్, పాంపాల రాంబాబు, ఎం.సతీష్, డా.పి.సురేష్ యాదవ్, మామిడి సోమశేఖర్, కె.శేఖర్,ఎం.మహేష్,టి.వెంకట్, భరత్, వి.రాజుతో పాటు పలువురు పాల్గొన్నారు.




సదస్సులో మాట్లాడుతున్న జస్టిస్ చంద్రకుమార్, ప్రొ.హారగోపాల్ వేదికపై జంపాల రాజేష్ తధితరులు

### కేంద్రంలోని నరేంద్ర మోడీ
# ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలం

**తెలంగాణలో బిజెపిని ఓడించాలి : ఎంఐఎం అధ్యక్షులు అసదుద్దీన్ ఒవైసీ**



ఎన్నికల బహిరంగ సభలో
ప్రసంగిస్తున్న హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ఎంఐఎం అభ్యర్థి అసదుద్దీన్ ఒవైసీ

చార్మినార్,మే 11 ప్రభాతవార్త : ప్రస్తుతం జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో ముస్లింలు హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఎఐఎంఐఎంకు,తెలంగాణ రాష్ట్రంలోని మిగత 16 పార్లమెంట్ నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తెలంగాణలో బిజెపిని ఓడించాలని ఎంఐఎం అధ్యక్షులు,హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ఎంఐఎం అభ్యర్థి అసదుద్దీన్ ఓవైసీ పిలుపు నిచ్చారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా చివరి రోజు శనివారం పాతబస్తీ ఖిల్వత్‌లో జరిగిన బహిరంగ సభలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపికి ముస్లింల రిజర్వేషన్ నచ్చటం లేదని,ఎపి,తెలంగాణలో అమలవుతున్న రిజర్వేషన్లు,సామాజిక, విద్యా పరమైన అన్ని రంగాలలో వెనుకబాటు కారణంగా అమలు చేస్తున్నారని తెలిపారు.హైదరాబాద్‌లో గాలిపటానికి తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ఆయన ముస్లింలను కోరారు.అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు మద్దతు ఇచ్చామని,సార్వత్రిక ఎన్నికలు కావటంతో కాంగ్రెస్‌కు ఎంఐఎం మద్దతు పలుకుతున్నదని అసదుద్దీన్ ఓవైసీ తెలియజేశారు.చైనా దేశం భారత దేశ భూమిలోకి చొరబడిందని ఈ విషయంలో బిజెపి ప్రభు త్వం ఎందుకు మౌనంగా ఉందని,ఆంగ్లేయులకు వ్యతిరేకంగా హిందువులు,ముస్లింలు కలసి పోరాటం చేశారని,బిజెపి ఓటు బ్యాంక్ కోసం ప్రజలు మధ్య చిచ్చు పెడుతున్నదని ఆయన తెలిపారు.ఎన్నికల్లో బిజెపికి తగిన జవాబు చెప్పనున్నామని, మోదీ ప్రభుత్వం అన్ని రంగాలలోను విఫలమైందని,కాంగ్రెస్ నాయకులు ఫిరోజ్‌ఖాన్,హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థిపై ఆయన పరోక్షంగా విమర్శించారు.చాంద్రాయణగుట్ట నియోజకవర్గం శాసన సభ్యులు అక్బరుద్దీన్ ఓవైసీ మాట్లాడుతూ ఎంఐఎం విద్యా సంస్థలు నెలకొల్పి ఉచితంగా విద్యను అందిస్తున్నదని,అదే విదంగా ఓవైసీ ఆసుపత్రి, అస్రా ఆసుపత్రలను ఏర్పాటు పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శ్రీ రామ చంద్రుదు పేరు మీద ప్రజలలో విభేదాలు కల్పిస్తున్నారని, బిజెపి పాలనలో ఉద్యోగ అవకాశాలు తగ్గి పోయాయని,పప్పులు,బియ్యం,పెట్రోలు ధరలు విపరీతంగా పెరిగిపోయాయని ఆయన తెలియజేశారు. మేముచనిపోవటానికి సిద్దంగా ఉంటాంగాని ఎవరికి తలవంచమని,మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ కనీసం కాళేశ్వరం ప్రాజెక్టునైనా నిర్మించారని, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఏమి చేసిందని ఆయన ప్రశ్నించారు.ఈ బహిరంగ సభలో ఎంఐఎం ఎమ్మెల్యేలు మహ్మాద్ ముబీన్,మీర్ జుల్ఫికర్ అలీ,మాజిద్ హుస్సేన్,మెహరాజ్ హుస్సేన్,మా.ఈ శాసన సభ్యులు మహ్మాద్ ముంతాజ్ ఖాన్,సయ్యద్ అహ్మాద్ పాషా ఖానరది,ఎమ్మెల్సీలు అఫెందీ,రెహ్మాత్ బేగ్‌తో పాటు పాతబస్తీకి చెందిన పలువురు ఎంఐఎం కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ వీరభద్ర స్వామి కళ్యాణ మహోత్సవం



వీర భద్రస్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఇంటిలిజెన్స్ ఏసిపి రుద్ర భాస్కర్ దంపతులు

చార్మినార్,మే 11 ప్రభాతవార్త : పాతబస్తీ కేశవగిరిలోని శ్రీ భ్రమరాంబ సమేత చెన్న మల్లిఖార్జున స్వామి దేవాలయం ఆవరణలో శ్రీ భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి మందిరం వార్షికోత్సవం వైభంగా జరిగింది. మందిరంలో జరిగిన శ్రీ వీరభద్ర స్వామి కళ్యాణం మహోత్సవంలో జంట నగరాలలోని పలు ప్రాంతాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు. అనంతరం స్వామి వారి పల్లకి ఊరేగింపు కన్నుల పండువగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఇంటిలిజెన్స్ ఏసిపి రుద్ర భాస్కర్ కుటుంబ సభ్యులు,జిహెచ్ఎంసి చార్మినార్ జోనల్ కమిషనర్ వెంకన్న నాయక్,మందిరం నిర్వాహకులు కోటీ హరీష్ కుమార్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## కాపుల అభ్యున్నతికి సహకరించాలి

ఎల్.బి.నగర్, మే 11 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కాపుల అభ్యున్నతి కోసం సహకరించాలని కాపు సంక్షేమ సేన నాయకులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. కాపుల సమస్యలు పరిష్కరించడంతోపాటు కాపుల సంక్షేమానికి కృషి చేయాలని కోరుతూ శనివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కాపు సంక్షేమ సేన నాయకులు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రిని శాలువాతో సన్మానించారు.



విద్యార్థులను అభినందిస్తున్న డాక్టర్ శ్యాంసుందర్‌రెడ్డి తదితరులు

## విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి కృషి

మలక్‌పేట, మే 11 ప్రభాతవార్త: విదా ్యరు ్థలకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి కృషి చేస్తున్నామని అనిబిసెంట్ ఉమెన్స్ కళాశాల సెక్రటరీ డాక్టర్ శ్యాంసుందర్‌రెడ్డి పేర్కొన్నారు. దిల్‌సుక్‌నగర్‌లోని కళాశాలలో ప్లేస్‌మెంట్, సక్సెస్ మీట్, సిగ్నేచర్ డేను విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కళాశాలకు చెందిన సుమారు 350 మంది విద్యార్థులకు వివిధ బహుళ జాతి కంపెనీలు, పలు సంస్థలలో ఉద్యోగ అవకాశాలు లభించాయని, వారందరికి జాబ్ ఆఫర్ లెటర్లు అందించడం జరిగిందన్నారు. సీనియర్ హెచ్‌ఆర్ మేనేజర్ సిహెచ్ మోహన్ మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్యాంశాలను చదవడంతోపాటు అన్ని అంశాలపై అవగామన పెంపొందించుకోవాలన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుని కొత్త అంకురాలపై దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. ఉద్యోగావకాశాలు లభించిన విద్యార్థులను వారు ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రాజవల్లి, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ స్థాయిలో భారత్‌కు గుర్తింపు తెచ్చింది మోడీయే..

ముషీరాబాద్, మే 11, ప్రభాతవార్త: ప్రపంచస్థాయిలో భారత్‌కు మంచి గుర్తింపు తెచ్చింది మోడీనేనని బీజేపీ స్టేట్ కౌన్సిల్ సభ్యులు గానుగంటి సూర్యనారాయణ శర్మ అన్నారు. శనివారం ఎన్నికల ప్రచారం ముగింపులో భాగంగా ముషీరాబాద్‌లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు. దేశం కోసం బీజేపీ మళ్లీ అధికారంలోకి రావాలని, సికింద్రాబాద్ లో బీజేపీ జెండా ఎగురవేయటమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బాబు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## నాగోల్‌లో ఒబిసి నాయకుల సమ్మేళనం

ఎల్.బి.నగర్, మే 11 ప్రభాతవార్త: ఓబిసి సామాజిక సమ్మేళనం శనివారం శుభం కన్వెన్షన్ సెంటర్లో నిర్వహించారు. రాష్ట్ర ఓబీసీ మోర్చా అధ్యక్షులు ఆనంద్‌గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ముఖ్య అతిథులుగా ఈటల జమున, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఆఫీస్ సెక్రటరీ దేశభక్తుల సుధా, ఓబిసి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతల సురేందర్‌యాదవ్ హాజరైజన నాయకులు కార్యకర్తలకు దిశనిర్దేషణ చేశారు. ఎన్నికలలో అవలంబించాల్సిన విధి విధానాల గురించి సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ ఓబిసి మోర్చా కన్వీనర్ పోల్కం ప్రశాంత్‌ముదిరాజ్ నాయకులు పారసాని వెంకటేష్, కాటా సురేష్‌కిరణ్, కృష్ణ, రాముయాదవ్, పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి

మలక్‌పేట, మే 11 ప్రభాతవార్త: ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని ప్రముఖ సంఘ సేవకులు, గ్రీన్‌హిల్స్ కాలనీ సంక్షేమ సంఘం నాయకులు నాచం సుధాకర్ పేర్కొన్నారు. మలక్‌పేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎన్నికల రోజును ఒక సెలవు దినంగా కాకుండా ఒక పండుగల భావించి ప్రతిఒక్కరూ పోలింగ్ కేంద్రాలకు వెళ్లి తమ ఓటు వేయాలని పేర్కొన్నారు. ప్రతిఒక్కరూ తమ ఓటు వేయడంతోపాటు తమ బంధుమిత్రులకు, సన్నిహితులకు అందరికీ ఓటు విలువ తెలియజేయడంతోపాటు ఓటు వేయాలని చెప్పాలన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజ్యాంగం మనకు ఇచ్చిన గొప్ప ఆయుధం ఓటు హక్కు అని దానిని వృధా చేసుకోవద్దని కోరారు. ఓటు మన ఆయుధమని, ఒక బాధ్యత కలిగిన పౌరుడిగా మన ఓటును వినియోగించుకుని ప్రజలకు మేలు చేసే సరైన వ్యక్తిని ఎన్నుకోవాలని పేర్కొన్నారు. ప్రజలందరూ ఓటు వేసి పోలింగ్ శాతాని ్న పెంచాలని అందరికీ విజ్ఞప్తి చేసారు.

## పోలింగ్ సిబ్బందికి మూడవ విడత ర్యాండమైజేషన్ పూర్తి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మే 11, ప్రభాతవార్త : మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల సందర్భంగ పోలింగ్ సిబ్బందికి సంబంధించి మూడవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను ఎన్నికల సాదారణ పరిశీలకులు డాక్టర్ ప్రియాంక శుక్లా, జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ గౌతమ్‌లు పూర్తి చేశారు. శనివారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని ఎన్ఐసి హాల్‌లో మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గంకు సంబంధించి ఎన్నికల నిబంధనల ప్రకారం పారదర్శకంగ ఎన్ఐసి స్టాఫ్ వేర్ వినియోగిస్తూ ఆన్‌లైన్‌లో పోలింగ్ సిబ్బందికి సంబంధించిన మూడవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేయటం జరిగిందన్నారు. ఈ సందర్భంగ ఎన్నికల అధికారి గౌతమ్ మాట్లాడుతూ మేడ్చల్, మల్కాజ్‌గిరి, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, ఉప్పల్ నియోజకవర్గాలకు సంబంధించి మొత్తం 2425 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి మూడవ విడత ర్యాండమైజేషన్ ద్వారా ఎంపిక చేయటం జరిగిందని జిల్లా రిటర్నింగ్ అధికారి గౌతమ్ పేర్కొన్నారు. ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలకు 2,860టీమ్స్ ఏర్పాటు చేశామని అన్నారు. పోలింగ్ సిబ్బందికి మూడవ విడత ర్యాండమైజేషన్ కేటాయింపు ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. 2425పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు, వీటికి ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్, ఓపిఓలను కేటాయించామన్నారు.

## మినీ శిల్పారామంలో ఆకట్టుకున్న నాట్య ప్రదర్శనలు

ఉప్పల్, మే 11 ప్రభాతవార్త: ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం అభినయ కూచిపూడి కళాక్షేత్రం నాట్య గురువర్యులు శ్రీమతి పావని శ్రీలత గారి శిష్య బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. విన్నపాలు వినవలె, దశావతార శబ్దం, రామాయణ శబ్దం, మీనాక్షి పంచరత్న, జయ జయ రామనాధ, ప్రాణవాకారం, సూర్యాష్టకం, తిల్లాన, దశావతర కృష్ణం భజే మొదలైన అంశాలను ప్రదర్శించి మెప్పించారు. అంజనా, భాను శ్రీ రాగిణి, శరణ్య, సంజన, సహస్ర, ప్రజ్ఞ, శ్రీలేఖ, జాహ్నవి, సాయి రోషిని, రిషిక, షాలిని శ్రీ, ప్రణతి, కామేశ్వరి, ప్రవల్లిక, హేమలత, మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

## భక్తిశ్రద్ధలతో సూర్యప్రభ వాహన సేవ

**భక్తుల కొంగుబంగారం.. భక్తిశ్రద్ధలతో సూర్యప్రభ వాహనసేవ**



ఉత్సవ విగ్రహాలకు అభిషేకం చేస్తున్న పండితులు

ఎల్.బి.నగర్, మే 11 ప్రభాతవార్త: కోరిన కోరికలు తీర్చి భక్తుల కొంగుబంగారంగా పిలవబడుతున్న అష్టలక్ష్మి దేవాలయం బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. మూడవరోజు శనివారం దేవాలయం బ్రహ్మోత్సవాలలో భాగంగా ద్వారాతోరణం, ధ్వజకుంభారాధన, హోమం, ఆరాధన, మూలమంత్ర హోమం, ఉత్సవమూర్తులకు అభిషేకాలు, పూర్ణాహుతి, సూర్యప్రభ వాహనసేవ, చంద్రప్రభ వాహనసేవ, మూలమంత్ర ఆహ్వనము, శ్రీనరసింహేష్టి, ఎదుర్కోలు, తదితర కార్యక్రమాలు వేద బ్రాహ్మణుల మంత్రం మధ్య భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆర్కేపురం డివిజన్ వాసవికాలనీలోని అష్టలక్ష్మి దేవాలయంలో 28వ ఇష్టిసహిత బ్రహ్మోత్సవాలు వేలాదిమంది భక్తుల కోలాహలం మధ్య ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా వందలాదిమంది భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో చైతన్యపురి ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, దేవాలయ చైర్మన్ సోమా సురేష్, ఫౌండర్ చైర్మన్ గౌరిశెట్టి చంద్రశేఖర్‌గుప్త, ప్రధానకార్యదర్శి గంప జగన్, కోశాధికారి అయ్యిత అంజయ్యగుప్త, నాగమల్ల శ్రవణ్‌కుమార్, మ్యాడం సుధాకర్‌గుప్తా, దామోదర్‌గుప్తా, బ్రహ్మోత్సవాల కమిటీ కన్వీనర్ బొగ్గారపు రవీంద్రకుమార్, అడ్వైజర్ అరుణ్‌కుమార్, స్పెషల్ ఇన్వైట్ చిలుక ఉపేందర్‌రెడ్డి, దాచేపల్లి శ్రీనివాస్,శ్రవణ్‌గుప్తా, ఉమాపతి, గౌరీశంకర్, శ్రీధర్ తమన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసికార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**-ఆర్టీసి తెలంగాణ మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి థామస్‌రెడ్డి**



ప్రభుత్వ సలహాదారు వేంనరేందర్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందిస్తున్న ఆర్టీసి తెలంగాణ మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి థామస్‌రెడ్డి

చిక్కడపల్లి,మే 11 ప్రభాతవార్త: ఆర్టీసి కార్మికులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న అపరిష్కృత సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా సిఎం రేవంత్‌రెడ్డితో చర్చించేలా కృషిచేస్తానని ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి అన్నారు. ఆర్టీసి తెలంగాణ మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి థామస్‌రెడ్డి నేతృత్వంలో టిఎంయు అధ్యక్షుడు ఎఆర్.రెడ్డి, వర్కింగ్‌ప్రెసిడెంట్ కమలాకర్‌గౌడ్, ముఖ్యసలహాఆరు బోయపల్లి యాదయ్య, చీఫ్ వైస్‌ప్రెసిడెంట్ జిపిఆర్.రెడ్డి, ఐఎన్‌టియుసి నాయకుడు హనుమంతుమూదిరాజ్ తదితరులు నరేందర్‌రెడ్డిని కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. పార్లమెంట్‌ఎన్నికల ప్రక్రియపూర్తయిన వెంటనే సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి తనవంతు కృషిచేస్తానన్నారు. ఇందుకు ప్రతిఫలంగా పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం తామంతా అండగ నిలుస్తామని థామస్‌రెడ్డి అన్నారు.

## ప్రతి రంగంలో తిరుగులేని మహిళా శక్తి

**-ప్రముఖ సినీ దర్శకులు రేలంగి నరసింహారావు**



పురస్కారాలను ప్రదానం చేస్తున్న ప్రముఖ సినీ దర్శకులు రేలంగి నరసింహారావు

చిక్కడపల్లి, మే 11 ప్రభాతవార్త: మహిళాశక్తి ప్రతి రంగంలో తిరుగులేదని ప్రముఖ సినీదర్శకుడు రేలంగి నరసింహారావు అన్నారు. శుక్రవారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గనసభలో సుబ్బుమ్యూజిక్ అకాడమి అధినేత, ప్రముఖ గాయకుదు శ్రీధరం రామసుబ్రహ్మణ్యం నిర్వహణలో శ్రీధరం హైమావతి, రాఘవయ్య సంస్మరణ కార్యక్రమంలో భాగంగా 'నారీశక్తి పురస్కారాల' ప్రదానోత్సవ కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన రేలంగి నరసింహారావు పురస్కారాలను ప్రముఖ సినీనటుడు ప్రదీప్, వంశీ సంస్థల అధినేత డాక్టర్ వంశీ రామరాజులతో కలిసి ప్రదానం చేసి ప్రసంగించారు. తల్లిదండ్రులు, గురువులు, జీవితగమనానికి మార్గదర్శకులు అని అన్నారు.ప్రముఖ నటుడు ప్రదీప్ మాట్లాడుతూ విఖ్యాత నటుడు అక్కినేని చెప్పినట్లు కొందరికి పాపులారిటీ వస్తే మరికొందరిలో నిజమైన టాలెంట్ ఉంటుందని, అలాంటి పురస్కారాలు అందుకున్న గాయనీమణులు అని కొనియాడారు. ప్రత్యక్షంగా ప్రేక్షకుల ముందు వేదికపై ధైర్యంగా పాడటం అంత సులువు కాదని, వారు సంగీత సరస్వతులు అని అన్నారు. డాక్టర్ వంశీ రామరాజు, ఈలపాట రోజా, విక్టరీ వీల్స్ అధినేత అనిత, ఎల్‌సి.రావు తదితరులు పాల్గొన్నారు. ముందు నిర్వాహక సంస్థ అధ్యక్షురాలు ప్రసన్నలక్ష్మి స్వాగతం పలుకగా తొలుత సంస్థ స్థాపకుడు రామసుబ్రహ్మణ్యం నిర్వహణలో గాయనీ గాయకులు సురేఖ, మధిర, భువనేశ్వరి, త్రినాథరావు తదితరులు పాల్గొనగా అలనాటి మేటి సినీ పాటలు మధురంగా గానం చేయగా తులసీరామ్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

## సేవ చేసే వారికి గుర్తింపు లభిస్తుంది: సుధాకర్

ఎల్.బి.నగర్, మే 11 ప్రభాతవార్త: మంచి మనస్వి, సేవా తపస్వి, నిస్వార్థంగా సమాజహితం కోసం పని చేసినవారే నిజమైన నాయకులు అని ఆకృతి సంస్థ అధ్యక్షుడు సుధాకర్ పేర్కొన్నారు. నాగోల్‌లోని ఉప్పల ఫౌండేషన్ కార్యాలయంలో అక్షయ తృతీయను పురస్కరించకుని ఉప్పల ఫౌండేషన్ ద్వారా అర్హులైన ఎందరో పేద యువతీ, యువకులకు సహాయసహకారాలు అందిస్తున్న తెలంగాణ టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తను ఆకృతి పక్షాన శనివారం సత్కరించి జ్ఞాపకను అందజేశారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ గత పాతికేళ్ళుగా నిరుపేద యువతీ యువకుల వివాహాలకు మంగళ సూత్రాలు, మెట్టెలు, నూతన వస్త్రాలు శ్రీనివాస్‌గుప్త వితరణ, వికలాంగులకు వీల్ చైర్స్ అందించడం పట్ల ప్రశంసించారు. ఆర్థికంగా వెనుకబడిన ఒక మెరిట్ విద్యార్థిని గుర్తించి ఉన్నత చదువులకు అయ్యే ఖర్చంతా భరిస్తూ, ఇప్పటి వరకూ పాతిక మంది విద్యార్థులు ఈ ఫౌండేషన్ ద్వారా లబ్ధి పొందడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. రాజకీయాలు చేస్తూనే సేవా కార్యక్రమాలు కూడా చేయడం శ్రీనివాస్ గుప్తా ప్రత్యేకత అన్నారు. గౌరవఅతిథి సంఖ్యా శాస్త్ర నిపుణులు దైవజ్ఞశర్మ మాట్లాడుతూ ఉప్పల శ్రీనివాస్, యువకుడిగా ఉన్నప్పటి నుంచే నాయకత్వ లక్షణాలు ఉన్నాయని దానికి తోడు అనేక సేవా కార్యక్రమాలు కూడా నిర్వహించి ఆదారాభిమానాలు పొందుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మీయఅతిథిగా ప్రముఖ సినీకవి డాక్టర్ వడ్డేపల్లి కృష్ణ, మదర్‌థెరీసా ఫౌండేషన్ అధ్యక్షుడు శంకర్, కాంగ్రెస్ మహిళా నాయకులు గౌరీ, పద్మ ఉప్పల ఫౌండేషన్ సబ్యులు పాల్గొన్నారు.

